జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త

తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



ఆదివారం | 22-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 131 పేజీలు: 8 వెల : రూ.7




## దీపావళి నుంచి..

# ఉచిత గ్యాస్

**టెక్కలి, సెప్టెంబరు 21(వార్త):** దీపావళి నుంచి పేదలకు ఉచితగ్యాస్ పథకం అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని, త్వరలోనే రాజముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. టెక్కలి నియోజకవర్గంలోని నందిగాం మండలం మొండి రావివలస గ్రామంలో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొండి రావివలస, ఆకులరఘునాధపురం, సుబ్బమ్మపేట గ్రామస్థులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఏ శాఖలో చూసినా అప్పులేనని, మొత్తం 12 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని కోలుకోని దెబ్బ తీశారన్నారు. తిరుమల ఆలయంలో సరఫరా చేసే లడ్డూలో జంతువుల కొవ్వును కలిపినట్టు నివేదికలో వెల్లడైందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. వాలంటీర్లు కంటే ముందుగానే అధికారులు ఫించన్లు అందజేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫించను అందజేస్తామని, ఎవరైనా అర్హత లేనివారు ఫించన్లు తీసుకుంటే అలాంటి పేర్లు గ్రామస్తులే చెప్పాలని పేర్కొన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరుగుతోందన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని చెప్పారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నట్లు తెలిపారు. మొండి రావివలస - లకిదాసుపురం గ్రామాలకు రహదారి, మొండి రావివలసలో కళావేదిక ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే వివిధ కులాల వారికి రుణాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి భరత్ నాయక్, నందిగాం మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్, ఎంపిడిఓ, మండల నాయకులు పాల్గొన్నారు.

* త్వరలోనే రాజముద్రతో పాస్ పుస్తకాలు
* తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తాం
* టీటీడీని గత ప్రభుత్వం భ్రష్టు పట్టించింది
* లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* నందిగాం మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం'



# పోలీసులపై నమ్మకం పెంచండి

* గ్రేవ్ కేసులు.. రెండు నెలల్లోగా దర్యాప్తు చేయాలి
* ఎస్ఐలు, సీఐలు గ్రామాల్లో తరచూ సందర్శించండి
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
* జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష



**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 21(వార్త):** పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి సూచించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్డిపిఎస్, సైబర్ నేరాలు, గ్రేవ్, ప్రాపర్టీ కేసులు, ఎస్సి, ఎస్టి,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, కేసులు పరిష్కారం, నేర నియంత్రణ తదితర అంశాలపై శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి, పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్ లను కోర్టులో దాఖలు చేయాలన్నారు. గ్రేవ్ కేసుల్లో రెండు నెలలో దర్యాప్తు పూర్తి వివరాలను పొందుపరిచి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ఎస్సి,ఎస్టి,మహిళాలు సంబంధించిన కేసులలో పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రాపర్టీ కేసులలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, పాత నేరస్థులు, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టి కేసులను పరిష్కరించాలన్నారు. మహిళలు,చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఎస్ఐలు, సిఐలు గ్రామాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో స్వయంగా ఆయా గ్రామాల కు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సరిహద్దు చెక్ పోస్టులు వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టి నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి, వాహనాల తనిఖీలు ముమ్మరం చేసి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

### ప్రతిభకు ప్రశంస..

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. క్రైమ్ డిటెక్షన్, ప్రాపర్టీ స్వాధీనం, ముఖ్యమైన కేసులలో మెరుగైన దర్యాప్తు, గంజాయి నిందితులను పట్టుకోవడం, నేర నియంత్రణ చర్యలు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన 43 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్ వివేకానంద్, బి. రాజశేఖర, ఎ.బి.ప్రసాద్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కందిరీగల దాడి

* ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
* లంకపేటలో విషాదం

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 21(వార్త):** కందిరీగల దాడిలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం రావాడ పంచాయతీ పరిధి లంకపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. లంకపేటకు చెందిన కిల్లారి సూరికృష్ణప్పడు, కిల్లారి రమణమ్మ, బొంతు కాంతమ్మ, ఇప్పిలి శ్రీరాములు, మరికొందరు రైతులు శుక్రవారం పొలంలో వ్యవసాయ పనులకు వెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా.. గ్రామ సమీపంలో కందిరీగలు వారిపై దాడిచేశాయి. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు తొలుత రావాడ పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కొండమలగాం సీహెచ్‌సీకి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంలోని రిమ్స్‌కి తీసుకు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కిల్లారి సూరికృష్ణప్పడు (70), కిల్లారి రమణమ్మ(60) శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఇప్పిలి శ్రీరాములు, బొంత కాంతమ్మ గాయలతో బయటపడ్డారు. కందిరీగలు దాడిలో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.




## ఎమ్మెల్యే జయకృష్ణను కలిసిన డీఎస్పీ

పాలకొండ, సెప్టెంబరు 21(వార్త) : పాలకొండ డివిజన్ నూతన డీఎస్పీ ఎం.రాంబాబు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో సీఐగా పనిచేసిన అనుభవం తనకు ఉందని, పాలకొండ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూస్తానన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తానని తెలిపారు. శాఖాపరంగా తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే.. డీఎస్పీకి తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే సోదరుడు నిమ్మక పాండురంగతో భేటీ అయ్యారు.



# క్రీడా స్ఫూర్తితో విజయం తథ్యం

### -ఎమ్మెల్యే గౌతు శిరీష



వజ్రపుకొత్తూరు, సెప్టెంబరు 21 (వార్త): క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తే విజయాలు సాధించవచ్చని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు హరిబాబు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నియోజవర్గ స్థాయి స్కూల్ గేమ్స్, అంతర పాఠశాల క్రీడా పోటీలు (గ్రిగ్స్) ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు స్నేహ భావంతో మెలగి స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రతి ఒక్కరూ విజేతలు కాలేరని, నేటి ఓటమి రేపటి విజయానికి నాందిగా భావించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. అంతకు ముందు జాతీయ పతకాన్ని, గ్రిగ్స్ క్రీడల పతకాన్ని, పాఠశాల పతకాన్ని ఆవిష్కరించారు. నియోజవర్గం నలు మూలల నుంచి వచ్చిన క్రీడాకారులతో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో గోవిందపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్నిరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, మండల ఉపాధ్యక్షుడు అరసవల్లి ఉమామహేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు గోవింద పాపారావు, టీడీపీ సీనియర్ నాయకులు సైన బాలాజీ, నారాయణ, కిరణ్, రామచంద్ర, రమేష్, గణేష్, శ్రీను, రామారావు, విద్యార్థిని విద్యార్థులు, వజ్రపుకొత్తూరు మండల, గ్రామ టీడీపీ ముఖ్య నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రభుత్వ సిబ్బంది, కృష్ణార్జున టీం సభ్యులు పాల్గొన్నారు.

# ‘మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి’





సారవకోట, సెప్టెంబరు 21(వార్త): మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం సారవకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మహా ఉత్సవాల్లో భాగంగా పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత, ఎనీమియా నివారణ, పిల్లల్లో మాల్ న్యూట్రిషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ కూర్మినాయుడు, ధర్మాన తేజ్‌కుమార్, సీడీపీవో కామాక్షి పాల్గొన్నారు.

**నరసన్నపేట:** గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసు కోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ ఆరంగి మురళీధర్ తెలిపారు. సత్యవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం కలిగేలా చూడాలన్నారు.

**వంగర:** పోషకాహారంతోనే ఆరోగ్యాలు మెరుగుపడతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ నూకాలమ్మ అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం కొప్పరవలస అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. పోషక విలువల గూర్చి గర్భిణులు, బాలింతలకు తెలియజేశారు. ఎం.సీతారాంపురం సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనసూయమ్మ, జయమ్మ, ఏఎన్ఎం, ఆయాలు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చలేక లడ్డుపై రాజకీయాలు

### -చింతాడ రవికుమార్



ఆమదాలవలస, సెప్టెంబరు 21 (వార్త): ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలన్నీ సక్రమంగా నెరవేర్చాలని వైకాపా ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆమదాలవలసలో శనివారం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డుపై నీచ రాజకీయాలు చేసి, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు 100 రోజుల పాలన అంతా రాజకీయ కక్ష సాధింపు, హత్యలు, అక్రమాలు, దోపిడీలతో ఉంది తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదన్నారు. అటువంటిది ఇది ఎలా మంచి ప్రభుత్వం అవుతుందన్నారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రాష్ట్ర సంపదను..మునిగిపోయే అమరావతిలో పోస్తున్నారని, ఈ విషయం సాక్ష్యాత్తు ప్రపంచ బ్యాంక్ తన నివేదికలో తెలిపిందని, రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికైనా వారి దుష్ట ఆలోచనలను అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే తిరుమల ప్రసాదం విషయంలో సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కార్య క్రమంలో వైకాపా నాయకులు కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, రాఘవేంద్రరావు, రామ్మోహన్ పాల్గొన్నారు.



## బోరుకు మరమ్మతులు


జలుమూరు, సెప్టెంబరు 21(వార్త) : అల్లాడపేట గ్రామంలో పాత బోరు పోయిందని సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావుకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన ఆయన పంచాయతీ నిధులతో శనివారం పాత బోరుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు పరిహారం



సారవకోట, సెప్టెంబరు 21(వార్త) : అడ్డపనస గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణకు ఉపాధి హామీ నుంచి వచ్చిన రూ.5 లక్షల పరిహారాన్ని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు శనివారం ఆయన కుటుంబసభ్యులకు అందించారు. లక్ష్మీనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో ఈ ఏడాది జనవరిలో మృతి చెందారు. దీంతో ఉపాధి హామీ పథకం ద్వారా ఈ మొత్తం మంజూరైందని ఏపీవో నారాయణరావు తెలిపారు.

## కూలేందుకు సిద్ధంగా బ్రిడ్జి



పోలాకి, సెప్టెంబరు 21(వార్త): తలసముద్రం పంచాయతీ కొల్లివలస గ్రామం వద్ద పోలాకి గెడ్డపై స్వాతంత్రానికి పూర్వం నిర్మించిన బ్రిడ్జి బీటలు వారింది. పిల్లర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఐదు గ్రామాల ప్రజలకు ఆధారమైన ఈ బ్రిడ్జిపై నుంచి రోజూ వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తూంటారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గురజాడ రచనలతో చైతన్యం

నరసన్నపేట, సెప్టెంబరు 21(వార్త) : నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ గురజాడ తమ రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. గురజాడ రచనలు ఎందరినో ప్రభావితం చేశాయన్నారు. కన్యాశుల్కం ప్రజల్లో పెద్దమార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అక్రమ మద్యంతో ఒకరి అరెస్టు

పాతపట్నం, సెప్టెంబరు 21(వార్త) : పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా తీసుకెళ్తున్న రూ.1500 విలువ గల 10 మద్యం బాటిళ్లను పాతపట్నం ఏఎస్ఐ టి.శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బందితో కలసి పట్టుకున్నారు. ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## శ్రీముఖలింగ ఆలయ అభివృద్ధికి మోక్షం

జలుమూరు, సెప్టెంబరు 21(వార్త) : శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎట్టకేలకు అడుగులు పడ్డాయి. ఎప్పటి నుంచో నిలిచిపోయిన మాడవీధుల పనులకు నిధులు మంజూరయ్యాయి. సీసీ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈ జి.సత్యనారాయణ తెలిపారు. కేంద్ర పురావస్తు శాఖ ఆదేశాలతో ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీచేసినట్లు డీఈ తెలిపారు. ఆలయంలో మాడవీధులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, తెదేపా నాయకుడు తర్ర బలరాం, పంచాయతీరాజ్ శాఖ జేఈ కె.శ్రీధర్ పాల్గొన్నారు.

## వైరల్ జ్వరాలపై ఇంటింటా సర్వే



నరసన్నపేట, సెప్టెంబరు 21(వార్త) : వైరల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయరావు తెలిపారు. శనివారం నరసన్నపేట మేజర్ పంచాబయతీలోని జగన్నాథపురంలో సర్వే నిర్వహించారు.డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు స్థానికులకు అవగాహన కల్పించారు.

## పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య సేవలు



నరసన్నపేట, సెప్టెంబరు 21(వార్త) : నరసన్నపేట నియోజకవర్గంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని నరసన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ సీపాన శ్రీనుబాబు తెలిపారు. ఈమేరకు 23న వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఆహ్వానపత్రిక అందజేశారు.

## గోపాలపెంట పాఠశాల పరిశీలన

నరసన్నపేట, సెప్టెంబరు 21(వార్త): నరసన్నపేట మండలం గోపాలపెంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శనివారం మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో మమేకమై పాఠాలను బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్రపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**-సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాధవరావు**



మందస, సెప్టెంబరు 21 (వార్త): ఉత్తరాంధ్రపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకలు మాధవరావు విమర్శించారు. హరిపురంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్రపై పాలకుల చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణ వేరుపడ్డ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉత్తరాంధ్రకు పోలవరం నీళ్లు ఇస్తామని, సుజల స్రవంతి ద్వారా 8 లక్షల ఎకరాలకు నీరందిస్తామని ప్రకటించి, మాటలకే మాత్రమే పరిమితమయ్యాడని ఆరోపించారు. ఆ తర్వాత వచ్చిన జగన్ కూడా ఈ విషయాన్ని విస్మరించాడన్నారు. 25 జీవ నదులు ఉండి 11 లక్షల ఎకరాల భూములకు నీరందించడంలో విఫలమయ్యారన్నారు. వంశధార, నాగావళి ఆయకట్టును పెంచడం లేదన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి చేయలేదని, జంజావతి, నాగావళి పంట ప్రాజెక్టులు ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో విధ్వంసకర పరిశ్రమలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చి కాలుష్య ప్రాంతంగా మార్చివేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఉత్తరాంధ్రవాసులంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాల ద్వారానే విశాఖ ఉక్కును కాపాడుకోగలమన్నారు. ఆయన వెంట అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, ఇఫ్టూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, ఆదివాసీ సంఘం నాయకులు సవర బంగ్లా కుమార్, వంకల పాపయ్య, మురిపిండి తాతారావు, పిన్నింటి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతే ప్రభుత్వ ప్రాధాన్యత





మందస, సెప్టెంబరు 21 (వార్త): మహిళాభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం వీజీ పురంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం నిర్వహించిన గుడ్.. బ్యాడ్ టచ్ అనే అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. బాలికలను టచ్ చేస్తే అది మంచిగా ఆలోచించా... లేక చెడు ఆలోచనలతో అనే విచక్షణ కలిగి ఉండాలన్నారు. ఇటీవల కాలంలో చిన్న, చిన్న సమస్యలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మానసికంగా బలంగా ఉండి ఆ తరహా ఆలోచనల నుంచి బయటకు రావాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చేయడంతో ఆ మత్తులో జోగుతూ మహిళలపై పలు అకృత్యాలకు పాల్పడిన సందర్భాలున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠలరావు, మండలఅధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి తమిరియా భాస్కరరావు, ముడిముంచి నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ కొర్ల తిరుపతిరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి, పీఎఫ్‌ఏ రేణుకా దేవి, సోషల్ కౌన్సిలర్ ప్రియదర్శిని, ఉపాధ్యాయినిలు పి.పావని, ఎల్.లావణ్య, ఆర్.ఉమాసుందరి, బి.భాగ్యలక్ష్మి, ఎస్.భాగ్యలక్ష్మి, ఎస్.మీనా, పి.భవానీ, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జలుమూరు:** జలుమూరు కేజీబీవీ పాఠశాలలో 'ఆడపిల్లలను రక్షిద్దాం' అనే అంశంపై శనివారం సమావేశం నిర్వహించినట్లు వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆడపిల్లలను చదివించడంతో పాటు వారి స్వీయ రక్షణకై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సురక్షితమైన స్పర్శ, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, అత్యాచారాలు, గృహహింస అనే అంశాలను వివరించారు.



## 24న ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా




| S.No | Company Name | Job Location | Job Role | Qualification | Passed Out Year | Gender | Age | No. Of Vacancie |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Synergies Castings limited | Duvvada Visakhapatnam | Trainee & Operator trainee | ITI & Diploma ,Degree | 2014 - 2023 | Male | 19 - 35 | 60 |
| 2 | Apollo Pharmacies Limited | Across Vizag, Vizianagaram, Srikakulam, Mandasa, | Pharmacist | M/B/D Pharmacy | Any | Male / Female | 18 - 30 | 40 |
| | | | Retail Trainee Associate | SSC - Degree | | Male | 18 - 30 | 60 |

పలాస, సెప్టెంబరు 21(వార్త) : పలాసలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కాలేజీ ప్రిన్సిపాల్ పైల జవహర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాలో సినర్జిస్ కాస్టింగ్, అపోలో ఫార్మసీ, అరబిందో, డెక్కన్ కెమికల్ ఫార్మా సంస్థలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగి 18-35 సంవత్సరాల గల అభ్యర్థులు ఆధార్ కార్డు నకలు, విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటా, పాస్‌పోర్ట్ ఫొటోలు తీసుకు రావాలని కోరారు. వివరాలకు 6301046329ను సంప్రదించాలని కోరారు.

# బందరువానిపేటలో స్వచ్ఛ సాగర్-సురక్షిత సాగర్



గార, సెప్టెంబరు 21(వార్త) : బందరువానిపేట తీర ప్రాంతంలో శనివారం ఇన్ కోయిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సముద్రాన్ని కలుషితం కాకుండా చూడాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్‌డీవో బి.సురేష్ కుమార్, మెరైన్ సీఐ బి.ప్రసాదరావు, మెరైన్ ఎస్ఐ మహాలక్ష్మి సముద్ర తీర ప్రాంతంలోని వ్యర్థాలని తొలగించి తీర ప్రాంత ప్రజలందరినీ భాగస్వామ్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సముద్రాన్ని కలుషితం చేయడంతో జలాచరాలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో మెరైన్ పోలీసులు, పంచాయతీ, రెవెన్యూ, సాగర్‌మిత్ర, ఆశ కార్యకర్తలు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వంగర హైస్కూల్ ని సందర్శించిన ఎంఈవో

వంగర, సెప్టెంబరు 21(వార్త) : వంగర ఎంఈవో పి.ప్రవీణ్‌కుమార్ వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలతో ఆయన వారిని అభినందించారు. పాఠశాలలో అమలు చేస్తున్న బోధనా విధానాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అందరికీ న్యాయం ..

మందస, సెప్టెంబరు 21 (వార్త): కూటమి ప్రభుత్వ హయాంలోనే అర్హులందరికీ న్యాయం జరుగుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాతకోట, బుడారిసింగి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం నాశనం చేసిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. పేదలకు కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను పున: ప్రారంభించినట్లు చెప్పారు.

**దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు**

ఎన్నికల్లో హామీలో భాగంగా ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు దీపావళి నుంచి అందజేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు తెలిపారు. త్వరలో మహిళలకు నెలకు రూ. 1500 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడిరచారు.



అంబటికంబారం గ్రామానికి 19 కిలోమీటర్ల మేర రూ. 74 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్, మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, క్లస్టర్ ఇన్చార్జి తమిరియా భాస్కరరావు, ముడిముంచి నవీన్ కుమార్, ఔగాన ఈశ్వరరావు, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సారవకోట, సెప్టెంబరు 21(వార్త) : గోవర్ధనపురం గ్రామంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికారి ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ, నియోజకవర్గ ఐ–టీడీపీ కన్వీనర్ సురవరపు తిరుపతిరావు, ఇసా నాగరాజు, ఎన్ని రాజు, ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ 'ఇది మంచి ప్రభుత్వం'

■ గ్రామ..గ్రామాన ఘనంగా నిర్వహణ ■ ఉత్సాహంగా పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలు ■ ప్రతి ఇంటికీ స్టిక్కర్లు అంటింపు



పలాస, సెప్టెంబరు 21(వార్త) : పలాస మండలం బొడ్డపాడులో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, ప్రగతి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ చేరువ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రతి ఇంటికీ స్టిక్కర్స్ అంటించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గర్తము తులసీరావు, ఎన్.గంగారావు, సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కంచిలి, సెప్టెంబరు 21(వార్త): మకరంపురం గ్రామంలో ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు కూటమి నాయకులు శనివారం పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తమ రాల శోభన్‌బాబు, టీవీ రమణ, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

**ముప్పిడి పంచాయతీలో ..**

పోలాకి, సెప్టెంబరు 21(వార్త) : పోలాకి మండలం ముప్పిడి పంచాయితీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షుడు డోల జగన్మోహన్‌రావు మాట్లాడుతూ.. 100రోజుల పరిపాలనలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహకారాన్ని అందించిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంచి పాలన వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు బైరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.





టెక్కలి, సెప్టెంబరు 21(వార్త) : పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని టెక్కలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోళ్ల లవకుమార్ అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం టెక్కలిలోని చేరీ వీధిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కోళ్ల కామేశ్వరరావు, టీడీపీ నాయకులు గండి చంద్రరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మామిడి నారాయణ, లైసెట్టి దుర్గారావు, ఇల్లా కోదండరావు, దుబ్బ ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**పోలవరంలో ..**

పోలవరంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శనివారం సర్పంచ్ గురుబెల్లి చిన్నంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలోను సంక్షేమం అందించిన మంచి ప్రభుత్వం అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారు. అనంతరం స్వచ్ఛతే హీ సేవ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మెట్ట చంద్రరావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలు ఆనందంగా ఉన్నారు..

వంగర, సెప్టెంబరు 21(వార్త) : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని రాజాం నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి, తెలుగుదేశం నాయకుడు వచ్చుభుక్త. కృష్ణమూర్తి అన్నారు. శనివారం వారు వంగర, అరసాడ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి టీడీపీ పాలన, పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అవసరాలు తీర్చిదిద్దే ముఖ్యమంత్రి చంద్రన్న అన్నారు. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమాలను అన్ని పంచాయతీల్లో చేపట్టారు.







## రోడ్డుపై ఇసుక మేటలు తొలగించండి

**పాతపట్నం, సెప్టెంబర్ 21 (వార్త):** పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని రోడ్డుకి ఇరువైపుల ఉన్న ఇసుక, మట్టి మేటలను తొలగించాలని వైసీపీ నాయకులు బొచ్చు నారాయణమూర్తి శనివారం హైవే అధికారులను కోరారు. జాతీయ రహదారికి ఇరువైపులా మట్టి పేరుకుపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. వాటిని తొలగించి ప్రమాదాలు అరికట్టాలని సంబంధిత అధికారి మహమ్మద్ అమీర్‌ని కోరారు. గతంలో సంబంధిత అధికారులకు ఈ సమస్య గూర్చి తెలియజేసినప్పటికీ వాటిని ఇంతవరకు తొలగించలేదని, అందువలన వీలైనంత తొందరగా తొలగించాలని నారాయణ మూర్తి అధికారులను కోరారు.



## 'ఇది మంచి ప్రభుత్వం'కి మంచి స్పందన

**కొత్తూరు, సెప్టెంబరు 21 (వార్త):** మండలంలోని వివిధ గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా శనివారం కొత్తూరు, మాతల, కర్లెమ్మ గ్రామలలో ఇంటి ఇంటికి కరపత్రాలు, స్టిక్కర్స్ పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనను ఇంటిఇంటికి వెళ్లి వివరించారు. మాతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కొత్తూరు పంచాయతీ పరిధిలో టీడీపీ నాయకులు యల్.తాతబాబు, టొంపల తిరుపతి, యల్ జనార్దన్, అమర్, జోగినాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కార్లెమ్మ పంచాయతీలో సర్పంచ్ భగవాన్ దాసు నాయుడు గారు, వైస్ ప్రెసిడెంట్ మణికంఠ, సెక్రటరీ రామునారాయణ గారు, వార్డ్ మెంబెర్ మునకాల సంతు, స్థానిక నాయకులు ఎద్దు కన్నం నాయుడు, పడాల వెంకట కృష్ణ, బోర శ్రీరాములు, ఎద్దు శ్రీను నాయుడు, కాడూరి వాసు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బొడ్డపాడులో ఇది మంచి ప్రభుత్వం

**పలాస, సెప్టెంబర్ 21 (వార్త):** బొడ్డపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు పాల్గొని వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ గర్తము తులసి రావు, ఎన్ గంగారావు, సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

**నరసన్నపేట, సెప్టెంబరు 21 (వార్త):** విజయనగరం జిల్లా కేంద్రంలో ఏపీటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక శాఖ ప్రధాన కార్యదర్శి బుద్ధల కేశవరావు కోరారు. ఈ సందర్భంగా నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా ఉన్నత పాఠశాలలో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే దిశగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భూసర్వే అధికారుల అక్రమాలపై చర్యలేవి?

**కొత్తూరు, సెప్టెంబరు 21 (వార్త):** గత ప్రభుత్వం ఆదేశాలు మేరకు భూముల రీసర్వేలో అక్రమాలకు పాల్పడిన రీసర్వే డి.టి, సర్వే యంత్రాంగంపై సమగ్రమైన దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట భూ హక్కులు కలిగిన రైతులతో కలసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్. మాట్లాడుతూ సర్వం హక్కులు ఉన్న తమ భూమిలో వేరొకరికి ఈ పంట నమోదు చేయడంపై కర్లెమ్మ రెవెన్యూ తమ భూమిలో సంభందం లేని వ్యక్తులకు రీ సర్వే లో ఎల్ పి ఎం నెంబర్ లలో జాయింట్ రైతులు పేర్లు నమోదు చేశారని, ఇలా తమ భూమిలో వేరొకరికి ఈ పంట నమోదు చేస్తే ఎలా అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కర్లెమ్మ గ్రామానికి చెందిన గేదెల కృష్ణారావు, సుధారాణి, చోడవరపు కొండలరావు లకు చెందిన భూమిలో వేరొకరు పేరు రీ సర్వేలో నమోదు చేసి ఎల్ పి ఎం నెంబర్ కి ఉమ్మడి పేర్లు అన్ లైన్ లో నమోదు చేయడంతో 1 బి, అడంగల్ పత్రాలు అన్ లైన్ లో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కర్లెమ్మ రెవెన్యూ లో సుమారు 200 నుండి 300 మంది రైతులకు చెందిన భూ విస్తీర్ణంలను గతంలో ఇక్కడ పని చేసిన కర్లెమ్మ సచివాలయం సర్వేయర్ గిరిరాజు రీ సర్వే లో అక్రమాలకు పాల్పడి రైతుల భూములు విస్తీర్ణాలు తారు మారు చేసి మెడికల్ లీవులో ఉన్నాడన్నారు. ఈ సమస్యలు సృష్టించి వెళ్లిపోయిన గ్రామ సర్వేయర్ గిరిరాజు కి, రీసర్వే డి.టి.పై. తహసీల్దార్ కార్యాలయం అధికారులు కొమ్ముకాస్తుండడంతో కర్లెమ్మ రైతులు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన గ్రామ సర్వేయర్‌పై ఇప్పటి వరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సర్వే సెటిల్మెంట్ జిల్లా అధికారులు ఎవ్వరూ చర్యలు తీసుకోలేదని రైతులు మండిపడ్డారు. ఇప్పటికైనా కర్లెమ్మ రెవెన్యూ లో రీ సర్వేలో జరిగిన తప్పిదాలను సరి చేసి తమకు న్యాయం చేయాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తా మని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్లెమ్మ పంచాయతీ మాజీ సర్పంచ్. మురపాక శంకర్ రావు, పెదకోట. శివ, మహేష్, రామరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




# దక్షిణాది పుణ్యక్షేత్రాల పవిత్రతపై దుష్ప్రచారం

### * దేవునితో చెలగాటం ప్రమాదకరం * చంద్రబాబుకు.. ఆ భగవంతుడే బుద్ధి చెబుతాడు * మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజం




**మందస, సెప్టెంబరు21 (వార్త):** తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి అంటూ శ్రీవారి పవిత్రతకు భంగం కలిగించే విధంగా, శ్రీవారి ప్రసాదానికి అవమానం పరిచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో శనివారం వాసుదేవ పెరుమాళ్ దేవదేవుని సన్నిధిలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసత్య ప్రచారాలు చేసే వ్యక్తులకు తగు రీతిలో బుద్ధి చెప్పాలని ఆ దేవుడిని ప్రార్థించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో దేవుని చుట్టూ అనేక రాజకీయాలు చూశాం కానీ దేవుని కేంద్ర బిందువుగా చేసుకొని రాజకీయం చేయడం మాత్రం చంద్రబాబుకి మాత్రమే చెల్లిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తమిళనాడుకు చెందిన అగ్రి ఫుడ్ సంస్థ శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యిని సరఫరా చేయడానికి టెండర్ దక్కించుకుందన్నారు. టెండర్ దక్కించుకున్న కంపెనీలు శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యిని సరఫరా చేయడం అనేది ఆనవాయితీ, ప్రసాదానికి వాడే ఏ ముడి సరుకులు అయినా ఎన్ ఏ బి ఎల్ అక్రిడేటెడ్ ల్యాబ్ సర్టిఫికేషన్ జరిగిన తరువాతే శ్రీవారి పుణ్యక్షేత్రానికి చేరుకుంటాయి అవి చేరుకున్న తరువాత కూడా టీటీడీకి సంబంధించిన ల్యాబ్స్ లో పరీక్షల అనంతరమే వాటిని ప్రసాదానికి ఉపయోగిస్తారు ఈ సందర్భంలోనే జూన్ నెలలో వచ్చిన నాలుగు ట్యాంకుల నెయ్యి నాణ్యత లేనిదని టీటీడీ ల్యాబ్స్ నిర్ధారించిన తర్వాత వాటిని వెనుకకు పంపించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో ఇదేవిధంగా 18 ట్యాంకులను నాణ్యతలేని నెయ్యిగా పరిశీలించి వెనుకకు పంపించడం జరిగింది. నాణ్యతలేని ముడి సరుకులు వెనుకకు పంపించడం వాటి స్థానంలో నాణ్యత గల ముడి సరుకులను తెప్పించడం అనేది టీటీడీ లో సాధారణంగా జరిగే ప్రక్రియ. ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు వక్రీకరించి మాట్లాడుతూ శ్రీవారి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. ఈ మాటలు యొక్క ప్రభావం దాని తీవ్రత ఎంత ఉంటుందో అన్నది కనీసం ఆలోచించకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇదే సందర్భంలో లోకేష్ మాట్లాడుతూ శ్రీవారికి నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్ట్ నందిని నెయ్యి కంపెనీ వారికి ఎందుకు ఇవ్వరని అన్నారు, ఈ నందిని నెయ్యి కంపెనీ కేఎంఎఫ్ సంస్థకు అనుబంధం సంస్థగా ఉంది దానితోపాటు హెరిటేజ్ సంస్థకు కూడా అనుబంధ సంస్థగా కేఎంఎఫ్ సంస్థ ఉన్నది, అలాగే ఈవో శ్యామలరావు మాట్లాడుతూ ప్రస్తుతం టెండర్ చేజిక్కించుకున్న కంపెనీ కేవలం 340 రూపాయలకు మాత్రమే కిలో నెయ్యి సప్లై చేస్తుందని అంత తక్కువ ధరకు నెయ్యి కొనడం ఏమిటని దీని ధర కనీసం 500 రూపాయలైనా ఉండాలని ఆయన మాట్లాడటం చూస్తుంటే ఇదంతా ఒక ప్రణాళిక ప్రకారం తదుపరి టెండర్ ఎవరికి ఇవ్వాలో ఎంత రేటుకు ఇవ్వాలో వారే నిశ్చయించుకొని ఈ విధమైనటువంటి తప్పుడు ప్రచారాలు చేసి తమకు లబ్ధి చేకూర్చుకోవాలని ఉద్దేశంతో ఉన్నారని స్పష్టంగా అర్థం అవుతుంది తమకు నచ్చిన సంస్థకు నచ్చిన రేటుకు కాంట్రాక్టు ఇవ్వడానికి ఈ రాద్ధాంతం అంతా చేస్తున్నారని సీదిరి మండిపడ్డారు. దేవుడి ప్రసాదం మీద రాజకీయం ఏమిటి? ఇది చాలా దుర్మార్గం ఇంతకు ముందు జరిగిన శిక్ష చంద్రబాబుకు గుర్తులేదా? చంద్రబాబు నాయుడు చేసిన ఈ దుష్ప్రచారం అనంతరం అనేక పరిణామాలు చోటుచేసుకున్నారు అందులో ముఖ్యంగా ఉత్తరాది మీడియా అయితే వారి పత్రికలలో దీనినే ప్రధాన వార్తగా ప్రచురితం చేస్తోంది దక్షణాది రాష్ట్రాల లో ఉన్న పుణ్యక్షేత్రాల ప్రాముఖ్యతను తగ్గించే విధంగా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని పుణ్యక్షేత్రాల పవిత్రత పై ప్రజలలో అనుమానాలను రేకెత్తిస్తున్నారు ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఈ సందర్భంగా ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని టీటీడీ క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థ అన్నది చాలా శక్తివంతమైనది ప్రసాదానికి వాడే ముడి సరుకులు అన్నింటిని తమ టీటీడీ ల్యాబ్స్ లో పరీక్షించిన అనంతరమే వాటిని ప్రసాదానికి ఉపయోగిస్తారని ఇందులో ఎలాంటి రాజీ పడే అవకాశం లేదని, ఎవరి ప్రలోభాలకు లొంగదని ఇది చాలా శక్తివంతమైన సంస్థ అని ఆయన పేర్కొన్నారు. ఈ దుష్ప్రచారాలను ప్రజలేవరూ నమ్మొద్దని ఎవరి ప్రలోభాలకు గురికావద్దన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీసే వారిని దేవుడు క్షమించడని ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మడపాంలో వైద్య శిబిరం

**నరసన్నపేట, సెప్టెంబరు21 (వార్త):** మడపాం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం చేపట్టారు. మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చేపడుతున్న 104 సేవలలో భాగంగా వైద్య సేవలు అందించామని ఎమ్ఎల్‌హెచ్ పి.భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు నిరసనలో పాల్గొనడంతో తమ సిబ్బందితో విధులు నిర్వహి స్తున్నామని ఆమె స్పష్టం చేశారు.

## దరివాడ ఎంపీపీ స్కూల్ తనిఖీ

**జలుమూరు, సెప్టెంబరు 21 (వార్త):** దరివాడ ఎంపీపీ స్కూలు శనివారం ఎంఈఓ మాధవరావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠ శాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం తీరు పరిశీలించారు. వంటలపై విద్యార్థు లను అడిగి ఆరా తీశారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట స్థానిక హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మకరాంపురంలో 'ఇది మంచి ప్రభుత్వం'


**కంచిలి, సెప్టెంబర్ 21 (వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో మకరాంపురం గ్రామంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కుటమి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకా లను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తమరాల శోభన్ బాబు, టీవీ రమణ, కూటమి నేతలు పాల్గొన్నారు.



# పురుషోత్తపురం చెక్‌పోస్ట్‌లో సీఎస్సీ సేవలు

### డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 (వార్త):** పురుషోత్తపురం చెక్ పోస్ట్ వద్ద శనివారం కామన్ సర్వీస్ సెంటర్‌ను డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎ.చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. గతంలో ఇక్కడ మోటార్ వాహనలు తనిఖీ విభాగం ఉండేది. ఇతర రాష్ట్రాల వాహనదారులు ఆంధ్ర రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహన పర్మిట్లు పొందేవారు. వాహనాల టాక్స్ ను చెల్లించేవారు. ఇప్పుడు ఈ ప్రాంగణంలో వాహన తనిఖీ కేంద్రం లేనందున వాహన దారుల ఇబ్బందులు గుర్తించి కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించమని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లే వాహన దారులు ఇక్కడ వాహన పర్మిట్లు పొందవచ్చున్నారు. వాహనాల టాక్స్ ను చెల్లించవచ్చునని తెలిపారు. గతంలో ఈ ప్రగతి సైట్ ఉండేదని, దాని ద్వారా వాహన పర్మిట్లకు, టాక్స్ లకు ఉపయోగించేవారని చెప్పారు. కొన్ని అనివార్య కారణాలు వలన ఈ సైట్‌ను ఆపేశారని తెలిపారు. ప్రస్తుతం వాహన్ అనే సైట్ లో వాహనాలకు సంబంధించిన పర్మిట్లకు, టాక్స్ లకు ఉపయోగించుకొని, తోటి వాహన యజమానులకు ఈ వాహన సైట్ కోసం తెలియపరచాలని తెలిపారు. కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ యజమాని నిరంజన్ కూడా పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## హరిపురంలో 'ఇది మంచి ప్రభుత్వం'



**బూర్జ, సెప్టెంబరు 21 (వార్త):** డొంకలపర్త గ్రామపంచాయతీ పరిధిలో హరిపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జడ్డు కృష్ణ ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు టీడీపీ నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ బి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నం నాయుడు, బెజ్జపురం సోమినాయుడు, శ్రీను పాల్గొన్నారు.

## అంతిమ కష్టాలు.. ఇంకెన్నాళ్లు?



**బూర్జ, సెప్టెంబరు21(వార్త:** చీడివలస వాసులకు అంతిమ కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రభుత్వాలు పేదలకు బతకడానికి మార్గాలు ఎలాగూ కల్పించడం లేదు. చనిపోయిన తర్వాత కూడా అంతిమ యాత్రకు రోడ్డు సదుపాయం కల్పించాలని చీడివలస గ్రామస్థులు కోరుతున్నారు. కొల్లివలసకు కూతవేటు దూరంలో ఉన్న ఈ చిన్న కుగ్రామానికి స్మశానానికి దారిలేక గ్రామస్థులు నానావస్థలు పడుతున్నారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శనివారం మృతి చెందడంతో స్మశానానికి తీసుకువెళ్లేందుకు ఆ కుటుంబీకులతో పాటు గ్రామస్థులు పలు ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే రవికుమార్ స్పందించి స్మశానానికి రహదారి సదుపాయం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అమలు కాని హామీలు ఎందుకిచ్చారు?

*** వంద రోజుల పాలనలో ఏం చేశారో చెప్పగలరా * కేవలం జగన్‌ను తిట్టడమే పనా**
*** కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుక దోపిడీ * వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు**
*** కూటమి నేతలకు సవాల్ విసిరిన వైసీపీ నేత పేరాడ తిలక్**



**టెక్కలి, సెప్టెంబర్ 21(వార్త):** అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా రాష్ట్ర బడ్జెట్‌పై అవగాహన కలిగి ఉండి కూడా అమలు చేయలేని హామీలు ఎలా ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ఏం చేసిందని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ అన్నారు శనివారం టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మోసాలు, అబద్దాలతో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వమని విమర్శించారు. మీరు ఇచ్చిన హామీలు ఒక్కటైన అమలు చేసారా ప్రశ్నించారు. చంద్రబాబు పాలన విఫలమైందని, అమాయకపు ప్రజలు చంద్రబాబు ను నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ విధానం అమలచేస్తు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు అక్రమ కేసులు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితిని చూసి పారిశ్రామిక వేత్తలు భయపడి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం దోపిడీదారులకు, రౌడీ షీటర్లకు అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. వైసీపీ సానుభూతి పరులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక బడ్జట్ తెలిసి సూపర్ 6 హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతీ మహిళకు రూ.15 వందలు, 50 ఏళ్లకు పింఛన్, మహిళలకు ఉచిత బస్సు, నిరుదోగ్య యువతకు ఉపాధి కల్పన, లేదా నిరుద్యోగ భృతి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. వలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారని, ఇవాళ ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 100 రోజుల్లో జగన్‌ను విమర్శించడం, తప్ప చంద్రబాబు పాలనపై దృష్టి సారించలేదున్నారు. అరు శాఖల మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు నియోజకవర్గం సమస్యలు పట్టించుకోకుండా పోర్టు చుట్టూ, కేంద్ర మంత్రి ఎయిర్‌పోర్ట్ చుట్టూ తిరుగుతున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. టెక్కలి నియోజకవర్గంలో ఎరువుల బస్తా రూ.5 వందలకు బ్లాక్ మార్కెట్ లో ఎరువులు అమ్మకాలు చేపడుతున్నారు. టెక్కలి నియోజకవర్గంలో అమరులైన సైనికులకు ఆ కుటుంబాలను ఆదుకోవడంలేదన్నారు. అనాడు జగన్మోహన రెడ్డి సైనిక కుటుంబాలకు 50 లక్ష పరిహారం చెల్లించారని తెలిపారు. టిడిపి గెలిచిన మరు క్షణమే ఇసుకను దోపిడీ ప్రారంభించేశారని, గ్రామాల్లో కొందరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నన్నారని కార్మికులు పొట్ట కొడుతున్నారన్నారు పోర్టు పనులు ఎందుకు ఆపించారో అచ్చెన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంల ఎంపీపీలు నడుపూరి శ్రీరామమూర్తి, అట్లా సరోజినమ్మ, సర్పంచులు బగాది రామకృష్ణ, హెచ్.వెంకటేశ్వరరావు, సర్లాన బాలక్రిష్ణ, గుజ్జు మోహన్ రెడ్డి, పోలాకి మోహన్ రావు, కణితి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల పరిపాలన.. నయవంచన

*** సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రజలకు మోసం * విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిన కూటమి సర్కార్**
*** తల్లికి వందనం పేరుతో నాన్నకు మద్యం ఇంధనం * వృద్ధాప్య పెన్షన్ అందక పలువురు వృద్ధులు ఆక్రందనలు * వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్**



**ఆమదాలవలస, సెప్టెంబర్ 21(వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలన నయవంచన, మోసంతో కూడుకుని పేదవారి నోట్లో మట్టి కొట్టేలా సాగిందని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలు సిక్స్ సెన్స్ తో చెప్పింది కాదని.. తప్పుడు సెన్స్‌తో చెప్పిన మాటగా ఆయన వర్ణించారు. ప్రకటిత, అప్రకటిత ముఖ్యమంత్రిల మధ్య ఊగిసలాడుతున్న ఉప ముఖ్యమంత్రి.. ఈ ముగ్గురు వలన రాష్ట్రానికి ఒరిగింది శూన్యం అన్నారు. తన నివాసంలో కూటమి ప్రభుత్వ పాలనపై చిరంజీవి నాగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన మద్యం పాలసీ నిరుపేద కుటుంబాల పాలిట గుదిబండగా మారిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా..హామీలు వరకే పరిమితమై.. ఉత్తుత్తి గ్యాస్ గానే మిగలనుందన్నారు. 50 ఏళ్లు దాటిన బీసీలకు వృద్ధాప్య పెన్షన్లు పూర్తిస్థాయిలో అందించకపోవడం ప్రభుత్వం యొక్క చేతకానితనానికి నిదర్శనం అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పన పేరుతో మోసం చేశారన్నారు. రైతు భరోసా సాయం కోసం ఎదురుచూస్తున్న రైతన్నల ఆక్రందనలు ఈ ప్రభుత్వానికి వినబడవా అని ప్రశ్నించారు. మెగాడిఎస్సి పేరుతో 30,000 పోస్టులంటూ పూరిస్తూ కేవలం 16,700 పోస్టులకి నోట్5 చేశారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కూడా మహిళలకు ఊరడింపు చర్యక ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్ లను యాక కాలంలో ప్రారంభించేలా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ చూపారన్నారు. ఇంత పెద్ద మొత్తంలో కళాశాలలను మంజూరు చేయించుకున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మెడికల్ సీట్లు కోత పెట్టేలా ముఖ్యమంత్రి వ్యవహరించడం తగదన్నారు. కొత్త మెడికల్ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీట్లు భర్తీ చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ పేరుతో భర్తీ చేసేలా చర్యలు చేపట్టడం దారుణం అన్నారు. క్లస్టర్ స్కూల్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రంలో వందలాది పాఠశాలలను మూసి వేసేందుకు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రస్తుత ఏడాది పదవ తరగతి పిల్లలు సీబీఎస్సీ సిలబస్ లో రాస్తారో లేదో తెలియని సందిగ్ధంలో ఉన్నారన్నారు. విద్యా శాఖలో యాప్ల సంఖ్యను పెంచి, ఉపాధ్యాయులపై మరింత భారం మోపిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు పొన్నాడ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## సాహిత్య విమర్శకుడు గురజాడ

**హిరమండలం, సెప్టెంబరు 21 (వార్త):** దేశమును ప్రేమించుమన్నా... మంచి అన్నది పెంచుమన్నా అన్న రచనలు నవయుగ కవి గురజాడ అప్పారావుకే సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త గురజాడ జయంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సందేశాత్మకమైన రచనలు రాశార న్నారు. గురజాడ కవితాశైలీ, రచనలు, కన్యాశుల్కం నాటకంపై అభిప్రాయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది కాంతిరాజు, ప్రసాద్, వేణమ్మ, అమర్‌కుమార్, తదితర సిబ్బంది ఉన్నారు.

## న్యూఢిల్లీ ఎన్‌సిడిసి సమావేశంలో మత్స్యకార నేతలు



**సోంపేట, సెప్టెంబర్21(వార్త):** దేశ రాజధాని న్యూఢిల్లీ లో ( ఎన్ సి డి సి )నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ శనివారం నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న జిల్లా మత్స్యకార సహకార సంఘ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా తరఫున జిల్లా సహకార సంఘం పోటీ అభ్యర్థి చీకటి శ్రీరాములు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజుల పాల్గొన్నారు. జిల్లాలోని మత్స్యకారుల స్థితిగతులు, సమస్యలపై చర్చించారు. అనంతరం రాజీవ్ గాంధీ భవనంలో ఉన్న కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పార్లమెంటరీ సెక్రటరీ ఎన్ సత్యనారాయణ లను కలిసి జిల్లాలో మత్స్యకారుల ఎదుర్కొంటున్న సమస్యలు పై వినతిపత్రం అందజేశారు.

## ఆర్టీసీ బస్సు, లారీ ఢీ



**కొత్తూరు,సెప్టెంబరు 21 (వార్త):** మెట్టూరు హైస్కూల్ మలుపు వద్ద శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, లారీ ఢీ కొన్నాయి. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీని వలన ఆ రహదారిలో ట్రాఫిక్ జామ్ అఇ ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

## అభివృద్ధిపై ఇంటింటికి అవగాహన

**మెళియాపుట్టి చసెప్టెంబర్ 21 (వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రజా పాలన 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్నికి సంబంధించి ఇంటింటికి వెళ్లి పాలనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. దీంట్లో భాగంగానే శనివారం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం, వంద రోజుల పాలన పై ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ఇతరత్రాభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేసి చేసిన అభివృద్ధిని తెలియ జేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతరావు సర్పంచి ప్రతినిధి వాసు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి అప్పారావు, వీఆర్వో కోటేశ్వరరావు, టిడిపి నాయకులు భాస్కర్ రావు, ఏఎన్ఎం సుజాత, మహిళా పోలీస్ భారతి, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ఇళ్లను మార్చిలోగా పూర్తిచేయాలి

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 21(వార్త):** జిల్లాలో నిర్మాణం ప్రారంభించిన ఇళ్లన్నింటినీ మార్చి నెలాఖరులోగా శతశాతం పూర్తిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. పి.రాజాబాబు హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశిం చారు. ఇళ్ల నిర్మాణాలను ఒక దశ నుంచి మరో దశకు నిర్ణీత కాలవ్యవధి ప్రకా రం పూర్తిచేయాలని స్పష్టంచేశారు. శనివారం ఆయన జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. రాగోలు, గాజుల కొల్లివలసలలో కాలనీలను సందర్శించి ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. తరవాత కోటబొమ్మాలి, సంతబొమ్మాలి మండ లంలోని హుద్ హుద్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ఇంజనీర్లకు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణంలో వున్న అవ రోధాలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే గృహ నిర్మాణ సంస్థ ఇ.ఇ.లు, డి.ఇ.లు, ఏ.ఇ.లతో ఇళ్లనిర్మాణంపై సమీక్షించారు. ఆయన వెంట గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు అధికారి బి. నగేష్, ఇ ఇ నర్సింగ రావు, సత్యాజీ, ఎఇ సన్యాసిరావు ఉన్నారు.




## స్వచ్ఛ భారత్‌లో భాగస్వామ్యం కావాలి

* వర్సిటీ డైరెక్టర్ బాలాజీ

**శ్రీకాకుళం/సెప్టెంబర్ 21(వార్త):** మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన దేశ అభివృద్ధి లక్ష్య సాధనలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుదాం అని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్ బాలాజీ అన్నారు. శనివారం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, జాతీయ సేవా పథకం ఆవి ర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డైరెక్టర్ బాలాజీ సమక్షంలో సెప్టెంబర్ 17నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సుమారు వంద మంది వాలంటీర్లు ఉదయం ఏడు గంటల నుండి 9.30 గంటల వరకూ క్యాంపస్ లో గల తరగతి గదుల పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్ లు, పేపర్‌లు, వాటర్ బాటిల్స్ తదితర చెత్తను తొల గించి శుభ్రం చేశారు. పచ్చదనం - పరిశుభ్రత, పర్యా వరణ పరిరక్షణ, నీటి వినియోగం, స్వచ్ఛ సేవా కార్య క్రమాలపై అవగాహన కల్పించేందుకు కృషి జరగాలని, అదే విధంగా క్యాంపస్ లో మెయిన్ గేటు దగ్గర నుంచి బాల బాలికల వసతి గృహాలు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్య క్రమంలో కో ఆర్డినేటర్ డా. ముకుందరావు, పరి పాలన అధికారి ముని రామ కృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి,వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ముకుంద రావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.జి.ఈశ్వరరావు,డా.బి. శ్రీధర్, డా.వి.సింహాచలం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన



రాష్ట్ర స్థాయిలో ఈ నెల 14,15 తేదీలలో భీమిలి లో జరిగిన అండర్ 18, అబౌ అండర్ 18 పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు సత్తా చాటిన ఐఐఐటి విద్యా ర్థులను డైరెక్టర్ ఆచార్య బాలాజీ అభినందించారు. హేమరితిక 4వ స్థానంలోను, మేఘన 5వ స్థానం లోను రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో నిలిచారు. కార్య క్రమంలో పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కోర్లమోహన్ కృష్ణ చౌదరి, యోగా విభాగపతి డాక్టర్ ఈశ్వరరావు,యోగా అధ్యాపకులు అర్చన, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానానికి ముందుకురావాలి


**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 21(వార్త):** రక్తదానం చేసి ప్రాణ దాతలు అవ్వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం ఆర్.అండ్.బి, ఇఇ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి, సూపరెండింట్ ఇంజనీర్ కె.జాన్ సుధాకర్, ఇ.ఇ, ఎస్. రవినాయుడు లను జిల్లా కలెక్టర్ అభిందించారు. ముఖ్యంగా ప్లేట్ లెట్స్ తగ్గి చాలా మంది రోగులు ఇబ్బంది వడుతున్నారని ఇలాంటి సమయంలో యువత పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు రావా లన్నారు. జిల్లా ప్రభుత్వ శాఖలు అన్నింటిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రెడ్ క్రాస్ ఆద్వర్యంలో 70 వేల మొక్కలు నాటేం దుకు ప్రణాళిక సిద్దం చేస్తామని ఆయన అన్నారు. ఇఇఇ, ఆఫీసు ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన రావు, పెంకి చైతన్య కుమార్, ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు జిల్లా కలెక్టర్ ప్రశంశా పత్రాలు, మెడల్స్‌తో సత్కరించారు.




# వంద రోజుల్లో సంతృప్తికర పాలన

* శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ * లంకాంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 21 (వార్త):** రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలన అందుతోం దని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం లంకాం గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నడిపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలి పారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిల బడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నా మని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలపై అవగాహనకే..

కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించానికి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ రావు అధికారులతో కలిసి శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం మహాలక్ష్మి నగర్ కాలనీ పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తూ వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఇన్‌చార్జీలు మాదారపు వెంకటేష్, రమణ, మహాలక్ష్మి నగర్ కాలనీ వార్డ్ ఇన్చార్జ్ భాస్కర్ రావు, సచివాలయ సిబ్బంది సౌజన్య, కిరణ్, రాము, నరేంద్ర, గంగాధర్, ఈశ్వర్ కుమార్, ప్రమీల పాల్గొన్నారు.



## మర్రిపాడు-సిలో 'ఇది మంచి ప్రభుత్వం'

**మెళియాపుట్టి, సెప్టెంబరు 21 (వార్త):** మర్రిపాడు-సి గ్రామం లో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపసర్పంచ్ పాగాటి శంకరరావు, జనసేన నాయకులు దుక్క బాలరాజు, పత్రి మణికంఠలు కూటమి ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వినోద్ కుమార్, డేవిడ్, జగదీశ్వరి పాల్గొన్నారు.



## 25న జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 21(వార్త):** జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 25న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకట రామన్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో ఉదయం 10గంటల నుంచి 2,4,1,7 స్థాయి సంఘాల సమా వేశాలు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే మధ్యాహ్నం 3గంటల నుంచి 6,3,5వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నామని సీఈవో చెప్పారు.

# పోలీసు శాఖ ప్రతిష్టను పెంచండి

* పెండింగ్ కేసులపై దృష్టి కేంద్రీకరించాలి * పగలు, రాత్రి బీట్లు నిర్వహించండి * కొత్తతరహా సైబర్ నేరాలను సవాల్‌గా తీసుకోండి * పోలీసులు తప్పు చేస్తే సహించం * బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తాం * విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ * పోలీసు అధికారులతో సమీక్ష



**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు21(వార్త):** విశాఖపట్నం రేంజ్ డీఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపీనాథ్ జట్టీ శనివారం జిల్లాకు వచ్చారు. ఈ క్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. పోలీసు స్టేషనుకు న్యాయం కోసం వచ్చే నిరుపేదలు, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాల న్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమ స్యలను శ్రద్ధతో విని, చట్టపరిధిలో న్యాయం చేయాల న్నారు. పోలీసు వ్యవస్థలో మార్పులు వచ్చినప్పటికీ నేరాల నియంత్రణలో గతంలో అవలంభించిన బేసిక్ పోలీసింగును మరిచిపోవద్దని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, గ్రామ సందర్శనలు, పెట్రోలింగు, రాత్రి బీట్లు, పగలు బీట్లు పకడ్బందీగా అమలు చేయాల న్నారు. గతంలో నమోదైన నేరాల కంటే ప్రస్తుతం కొత్త తరహాలో సైబర్ నేరాలు నమోదవుతున్నాయని, వీటిని సవాళ్లుగా తీసుకొని, పోలీసులు పని తీరు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ప్రజల్లో చైతన్యం నింపేందుకు సోషల్ మీడియాను వినియోగించుకోవాలని అధికారులకు డిఐజి సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, వ్యక్తుల మనోభావాలను కించపరుస్తూ, వదంతులు ప్రచారానికి పాల్పడుతున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించే అధికారులను ప్రోత్సహిస్తామని, తప్పు చేసే అధికా రులు, సిబ్బందిపై క్రమశిక్షన చర్యలు తీసుకొనేందుకు వెనుకాడబోమని డిఐజి గోపీనాథ్ జట్టీ అన్నారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు సరిహద్దు రాష్ట్రం నుండి జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాలను గుర్తించి, ఆయా మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామ న్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్ వివేకానంద్, బి.రాజశేఖర, ఎ.బి.ప్రసాద్, ఏఓ సి.హెచ్ గోపీనాథ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉషా కిరణ్, సీనియర్ ఎపిపి పి.సుశీల, లీగల్ అడ్వైజర్ ఎం.యమానిరాణి, జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413